TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 49 | మంగళవారం, సెప్టెంబర్ 01, 2026 , | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 49 | 01-09-2026 (TUESDAY) | PAGES: 4 | RS : 5/-

### మాట ఇచ్చి నిలబెట్టుకున్నా వెలిగొండ

## బంగారు కొండ అవుతుంది

- వెలిగొండ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
- నిమ్మల రామానాయుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్న సీఎం



**మార్కాపురం జిల్లా :** వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్నామని, ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పారు. కృష్ణమ్మ తెచ్చామని, కరవును తరిమి కొడుతున్నామని తెలిపారు. '30 ఏళ్లకు మునుపు చంద్రబాబు అనే నేను 1996 మార్చిన భూమిపూజ చేశా, 30 సంవత్సరాల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశానని స్పష్టం చేశారు. వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. 2019లో గొడ్డలి పార్టీ రాకతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడిందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం 2.77 శాతమే పనులు చేశారన్నారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొర చెల్లింపులతో మోసం చేశారని మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు డ్రామాలాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలతో కరవు రైతుల జీవితాలతో ఆడుకున్నవారిని ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, తాను కలిసి రాష్ట్ర పునర్నిర్మాణంపై మాట ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. తమపై విశ్వాసం ఉంచి ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యమిచ్చారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఏపీకి అన్నీ ప్రయోజనాలేనని తెలిపారు. మోదీ సహాయం మిత్రుడు పవన్ సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. కరవుతో పోరాడిన రైతన్నకు కృష్ణా జలాలతో స్వాగతం పలికామని చంద్రబాబు వెల్లడించారు.'వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం. బోరు వేస్తే నీళ్లు పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం. పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలనూ చూశాం. ఇక ఆ పరిస్థితులు ఉండవు ఫ్లోరైడ్ అనే పదం మరచిపోతాం. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నా. కరవుపై గెలవాలన్న సంకల్పంతో ముందడుగు వేశాం. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టానికి ముగింపు. కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్రని' చంద్రబాబు వ్యాఖ్యానించారు."నాడు చేసిన సంకల్పం నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. నాడు వేసిన పునాదిరాయి నేడు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ఇది భగీరథ ప్రయత్నం కొండలు వస్తే తొలచి ముందుకెళ్లాం. ఎదురైన ప్రతి సవాల్‌ను అధిగమించి ముందుకెళ్లాం. వెలిగొండ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. నిమ్మల రామానాయుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నిర్వాసితులు కూడా సంతోషంగా ఉండాలనేది నా ఆకాంక్ష. ఆర్థికంగా కష్టాలున్నా ఎక్కడా వెనకడుగు వేయలేదు.చేతగాకపోతే తప్పు లేదు చేశామని మోసం చేస్తేనే పెద్ద తప్పు. ఫేక్ మాటలు చెప్పేవారిని నిలదీయకపోతే అవే వాస్తవాలు అనుకుంటారు. ఆవేదనతో చెబుతున్నా ఫేక్ మాటలను సమర్థంగా తిప్పికొట్టాలి."

## కిర్గిస్థాన్‌లో మోదీ పర్యటన- మహాత్మ గాంధీకి ఘన నివాళి



**కిర్గిస్థాన్ :** కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆ దేశ రాజధాని బిష్కెక్ నగరంలో ఉన్న మహాత్మ గాంధీ స్మారకాన్ని సందర్శించారు. భారత జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిష్కెక్ నగరం లోని ప్రవాస భారతీయులు, వివిధ వర్గాల ప్రజలతో మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మోదీకి 'మనస్: కిర్గిజ్ వీరగాథా కావ్యం' అనే పుస్తకాన్ని బహూకరించారు. కాగా, 2015లో కిర్గిస్థాన్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీయే ఈ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మళ్లీ దాదాపు 11 ఏళ్ల తర్వాత అదే గాంధీ స్మారకాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. కాగా, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఐ) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కిర్గిస్థాన్‌కు వెళ్లారు.మోదీని ఎవరెవరు కలిశారంటే?ప్రధాని మోదీని కలిసిన వారిలో భారతీయ, కిర్గిస్థాన్ సాంస్కృతిక, యోగా వర్గాల ప్రతినిధులు ఉన్నారు. కిర్గిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న పైలాన్ ట్రేడర్స్ డైరెక్టర్ ఆదిత్య భూషణ్ మిత్ర, కిర్గిస్థాన్ యోగా ఫెడరేషన్ అధ్యక్షుడు డానిల్ రైకోవ్, కిర్గిస్థాన్ 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' వ్యవస్థాపకురాలు డాక్టర్ జిల్డిజ్ కువాటోవా తదితరులు మోదీతో భేటీ అయ్యారు. యోగాను మోదీ ప్రోత్సహిస్తున్నారని వీరు కొనియాడారు.

### రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి

## అభివృద్ధి చేస్తున్నాం



**హైదరాబాద్ :** విద్య, ఉపాధి అవకాశాలకు హైదరాబాద్ ఆశ్రయమిచ్చిందని, అన్ని పరిశ్రమలు హైదరాబాద్‌కు వచ్చినందునే అభివృద్ధి చెందుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.అంబర్‌పేట-మూసారాంబాగ్ మధ్య మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అంబర్‌పేటలోని స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఈ 400 మీటర్ల పొడవైన హైలెవల్ బ్రిడ్జీని రూ.52 కోట్ల నిధులతో నిర్మించారు. ఈ వంతెన ప్రారంభం కావడంతో చాదర్‌ఘాట్ వంతెనపై ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? : తెలంగాణ రైజింగ్ విజన్-2047 పాలసీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. మూసీ వరదల్లో కొట్టుకుపోయినా ఏ ప్రభుత్వం సహాయం చేయలేదని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు వంతెన నిర్మించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన వచ్చిన రెండేళ్లలోనే బ్రిడ్జి నిర్మించి ప్రారంభించామని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో అంబర్‌పేట్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? అని నిలదీశారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎక్కడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టలేదని, ఇళ్లు కట్టినా పేదలకు ఇవ్వలేదని దళారులకు ఇచ్చారని ఆరోపించారు.

### భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లు

## స్వాధీనం

**హైదరాబాద్,**
నగరంలోని తార్నాక ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం స్వాధీన పరుచుకుంది. మొత్తం 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వివరించింది. తార్నాకలో ఓ వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు సమాచారం అందింది.దీంతో ఆ ఇంటిపై దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇంటి యజమాని వద్ద తొలుత పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ ఇంట్లో సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా మరో 57 బాటిళ్లను గుర్తించింది. వాటిని కూడా స్వాధీనం చేసుకుంది.పట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి.. మాజీ సైనికుడి కుమారుడు ఆర్. మాధవన్‌గా గుర్తించామని పేట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం ఎర్రొంది. అతడిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం వివరించింది.

### వివాదం లేకుండా రైతుకు

## భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం



**హైదరాబాద్ :** తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి, బలరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.లేనిపోని విమర్శలు చేస్తున్నారు : తుంగతుర్తి, కేసముద్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేటప్పుడు కులం, మతం, పార్టీ ఏమీ అడగమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో ఓట్లే అడగమని తేల్చి చెప్పారు. అబద్ధాలరావు తమపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు బీఆర్?ఎస్? నేతలను నమ్మరన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం : వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే తమ లక్ష్యమన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి, 125 ఏళ్లుగా తెలంగాణలో భూ సర్వే జరగలేదని తెలిపారు. ఎక్కడ కమీషన్లు వస్తాయో అక్కడే పదేళ్ల పాటు పని చేశారని ఆరోపించారు. సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, నిరుద్యోగ యువతకు అండగా ఉన్నామని, ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవాడి గుమ్మం వరకు చేరుస్తున్నామని, పదేళ్లు మీరేం చేశారో? వెయ్యి రోజుల్లో తాము ఏం చేశామో? ప్రజలే చెబుతారని పేర్కొన్నారు."మహబూబాబాద్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. పరిపాలన అంటే ఇలా ఉండాలని జనం అనుకుంటున్నారు. పేదోడి కష్టం తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ ఎన్నిక వచ్చినా ప్రజాప్రభుత్వాన్నే గెలిపిస్తున్నారు. పేదవాడికి అండగా ఉన్నాం కనుకే ప్రతి ఎన్నికలోనూ గెలిపిస్తున్నారు. ఎవరో గగ్గోలు పెడితే మేం పనిచేస్తున్నామని అనుకుంటే అది వారి భ్రమ"

### ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం

## మేల్కొంటుంది



**హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శిం చారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయి ంచి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

### గద్వాల రైల్వే శతాబ్ది ఉత్సవాలు

## జరుపుకుందాం



**గద్వాల:** గద్వాల రైల్వే స్టేషన్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గద్వాల రైల్వేస్టేషన్ పనులు పూర్తి చేసి శతాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.రూ.43 కోట్లతో చేపట్టిన గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణలో 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.43 కోట్లతో గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, రెండు లిఫ్టులు, క్యాంటీన్, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గద్వాల ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు

### ఏ ప్రభుత్వమైనా టైటిల్ మారింది తప్ప..

## దోపిడీ విధానాలు మారలేదు



**సిద్ధిపేట, ఆగస్టు 31:** భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు.403 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు.

# మేడారం ఇంగ్లీష్ మీడియం సూర్య ఫోటో ఖాన్ అసోసియేషన్ కరాటే విద్యార్థులు

**- డబ్లు ఎఫ్ ఎస్ కె ఓ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ హుజురాబాద్ లో**

**- టైగర్ పంచ్ కరాటే క్లబ్ నిర్వహణలో జరిగినటువంటి కరాటే పోటీలు బి బాబురావు మాస్టర్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** హుజరాబాద్ కు కరాటే పోటీలకు విచ్చేసిన మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులు . సూర్య ఫోటో ఖాన్ కరాటే దు అసోసియేషన్ మాస్టర్ చందా హను మంతరావు శిక్షణ ఇచ్చి ఈరోజు జరిగినటువంటి పోటీలకు కట విభాగం విభాగంలో ఛాంపియన్షిప్ గెలుపొందిన ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు
సూర్య చోటో ఖాన్ కరాటే దు అసోసియేషన్ఫౌండర్ టెక్నికల్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ కరాటే. యోగ కోచ్ పాయం సురేష్ శిక్షణలో పొందినటువంటి కరాటే మాస్టర్ చంద హనుమంతరావు పి ఎం శ్రీ మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులుప్రతిభని సాధించారు. పి ప్రవళిక. ఏ సిరి చందన. ఏ సాత్విక. ఎం రక్షిత. ఏటూరు నాగారం పిఎంఆర్సి కాలేజ్ లో చదువుతున్న ద్వితీయ సంవత్సరం అమ్మాయి దోబె రక్షిత పాల్గొని తగు రజిత పథకాలను సర్టిఫికెట్లను ప్రథమ స్థాయిలో గెలుపొందినారు

# దశ దిశ దినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**- రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు,మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనలతో**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో మహమ్మద్ తాహెర్ పాష,మహమ్మద్ సాధిక్ అమ్మ మహమ్మద్ జమీలా మరణించగా వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,50కేజీల బియ్యం,5000 వేల రూపాయలు అందించిన మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న మరియు పార్టీ నాయకులు

ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న,ఉప సర్పంచ్ ఆలకుంట వనిత-క్రిష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంతరెడ్డి,సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్,మేడారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనిల్ కుమార్,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు అట్టం సమ్మయ్య,వార్డు మెంబర్ సిద్దబోయిన జనార్దన్,అట్టం శైలజ-రమేష్,ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జంగా వెంకటేష్ రెడ్డి,మండల నాయకులు ఎలగందుల బాబు రెడ్డి,జంగా సంతోష్ రెడ్డి,మల్లెల సత్యం,కొక్కెర పూర్ణ,మల్లెల కార్తీక్,మడప శ్రీకాంత్,మేడారం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జెల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమై నేటికి 1000 రోజులు

**- ప్రగతి భవన్ ముందు కంచె తొలగించి ప్రజా భవన్ గా మార్చి దొర అహంకారం దించి నేటికి1000 రోజులు**




**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** కేవలం జీతం కోసమే సంవత్సరానికి ఒకే ఒక్క సారి అసెంబ్లీకి వచ్చేలా చేసే ప్రభుత్వానికి నేటికి 1000 రోజులు తనను భావి ముఖ్యమంత్రి అని జాకీలు పెట్టి మరీ లేపేలా చేయడానికి చిన్న దొర జీతగాళ్లకు నెలకు 9 కోట్ల రూపాయలు ఇచ్చేది కూడా 1000 రోజులు3500 రోజులలో ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ కూడా వేయని దొర రాజ్యంలో, నోటిఫికేషన్ వేసి పోస్టుల భర్తీ చేసింది కూడా ఈ వేయి రోజుల పాలనలోనే3500 రోజుల్లో సుప్రీం కోర్టు కుక్క దొబ్బులు పెడితే ఒకే ఒక్క ఊజా నోటిఫివేషన్ వేసి, ఆ పోస్టులను భర్తీ చేయడానికి మరొక 600 రోజులు చేస్తే కేవలం ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలో ఊజా నిర్వహించి కేవలం 59 రోజులలో పోస్టులను భర్తీ చేసింది కూడా ఈ 1000 రోజుల పాలనలోనే3500 రోజుల పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి 5 సంవత్సరాలు పట్టింది ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే2 లక్షల రుణమాఫీ పూర్తి చేసారు3500 రోజుల పాలనలో పేదవాడి ఆరోగ్య భద్రత 5 లక్షలుంటే దాన్ని 10 లక్షలకు పెంచింది ఈ 1000 రోజుల ప్రజా పాలనలోనే3500 రోజుల పాలనలో పట్టుమని పది రేషన్ కార్డులు ఇవ్వలేదు..డబుల్ బెడ్రూం ఇళ్లకు నోచుకోలేదు బర్రెలు గొర్రెలు స్కీమ్ అని స్కామ్ చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారు, ఇక ఉద్యోగస్తుల జీతాలు మాట దేవుడెరుగు 1000 రోజుల ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, 55 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగస్తులకు మొదటి తారీఖునే జీతాలుఇంకా ఇవి 1/3 పాలనలోనే ఇంకా చాలా ఉన్నాయి.. మీ జీతగాళ్లకి, గొట్టం గాళ్లకు డబుల్ పేమెంట్ చేయకపోతే నడవదు పైడకుల అశోక్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

# ఆదివాసి ఆడబిడ్డ ఉకే శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

**- తుడుందెబ్బ ఆదివాసి హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షులు చందా మహేష్**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** తాడ్వాయి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో చందా మహేష్ తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉకే శిరీష ఆదివాసి కుటుంబంలో జన్మించి, కష్టపడి చదువుకొని, కుటుంబానికి అండగా నిలవాలనే ఆశయంతో ఉద్యోగ జీవితంలో అడుగుపెట్టిన ఆదివాసి ఆడబిడ్డ ఉకే శిరీష జీవితం అర్థాంతరంగా ముగియడం తీవ్రంగా కలిచి వేసిందని తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చందా మహేష్ అన్నారు.ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఉకే శిరీష హైదరాబాద్ పరిధిలోని తుక్కుగూడలో ప్రైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఉకే శిరీష మృతికి సంబంధించిన పూర్తి వాస్తవాలను ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వెంటనే వెలుగులోకి తీసుకురావాలి. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ఎవరి ప్రభావానికీ లోనుకాకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలి. బాధ్యులెవరైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము పోరాడుతాం" అని చందా మహేష్ డిమాండ్ చేశారు.
ఈ ఘటనకు సంబంధించి షానాద్ ఉల్లా ఖాన్ అనే వ్యక్తి ప్రమేయంపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఆ ఆరోపణలతో పాటు ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని లోతుగా దర్యాప్తు చేయాలని ఆయన కోరారు. ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలను నివృత్తి చేసే విధంగా పోలీసులు పారదర్శకంగా విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని అన్నారు. ఒక ఆదివాసి కుటుంబం తమ కూతురిని ఎంతో కష్టపడి చదివించి, ఉద్యోగంలో స్థిరపడితే తమ కుటుంబానికి అండగా ఉంటుందని ఎన్నో కలలు కంటుంది. అలాంటి కుటుంబం ఇప్పుడు తమ బిడ్డ మృతికి న్యాయం చేయాలని పోరాడాల్సిన పరిస్థితి రావడం అత్యంత విషాదకరం. శిరీష మృతి కేవలం ఒక కుటుంబానికి జరిగిన నష్టం కాదు. ఇది యావత్ ఆదివాసి సమాజాన్ని కలచివేసిన ఘటన" అని చందా మహేష్ అన్నారు. ఆదివాసి ఆడబిడ్డలు చదువుకొని ఉద్యోగాల కోసం బయటకు వెళ్తున్న సమయంలో వారి భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసి ఆడబిడ్డలకు ఎక్కడ భద్రత? ఉద్యోగం కోసం బయటకు వెళ్లిన మా ఆడబిడ్డలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఒక యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినప్పుడు నిజాలను బయటపెట్టి, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలి" అని ఆయన అన్నారు. శిరీష కుటుంబం న్యాయం కోసం ఒంటరిగా పోరాడాల్సిన అవసరం లేదని, తుడుందెబ్బతో పాటు యావత్ ఆదివాసి సమాజం ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని చందా మహేష్ స్పష్టం చేశారు.
శిరీష కుటుంబం ఒంటరిది కాదు. వారి వెనుక యావత్ ఆదివాసి సమాజం ఉంది. ఉకే శిరీషకు న్యాయం జరిగే వరకు మేము వెనక్కి తగ్గం. అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని ఆయన స్పష్టం చేశారు.
తుడుందెబ్బ ప్రధాన డిమాండ్లు

1. ఉకే శిరీష మృతిపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు చేయాలి.
2. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలి.
3. చట్టపరంగా బాధ్యులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
4. శిరీష కుటుంబానికి న్యాయం, తగిన ప్రభుత్వ సహాయం అందించాలి.
5. ఆదివాసి ఆడబిడ్డల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

ఈ కార్యక్రమంలో కొమరం కొమరం లక్ష్మీకాంత ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వట్టం సురేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, తుడుందెబ్బ, చందా నవీన్, తాడ్వాయి మండల అధ్యక్షులు, తుడుందెబ్బ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులకు వినతి




**అదాబ్ సైబరాబాద్, మేడ్చల్:** తుర్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జీనంవ్యాలీ పరిధి సీఐ గురువయ్యను మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఎన్.హైమారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. అలియాబాద్‌లో దొంగతనాలను అరికట్టాలని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, డిజిటల్ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని, తుర్కపల్లి మహిళలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. "మీ సమస్య--మా పరిష్కారం" కార్యక్రమం ద్వారా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు పీఎంఎస్‌బీవై పథకాన్ని ఉచితంగా అందిస్తున్నామని హైమారెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## హక్కులపై అవగాహనతోనే సమాజ అభివృద్ధి




**అదాబ్ సైబరాబాద్, కాప్రా :** గాంధీనగర్‌లో పౌరహక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ హక్కులు, సమానత్వం, కుల వివక్ష, అంటరానితనం, సామాజిక వివక్ష నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు జి. సత్యనారాయణ మాట్లాడుతూ.. హక్కులు తెలిసిన పౌరుడే బాధ్యతగల సమాజాన్ని నిర్మించగలడన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, వైద్యశాఖ అధికారులు, మహిళలు, ఆశా కార్యకర్తలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సంచార జాతుల హక్కులకు ప్రత్యేక కమిషన్ తప్పనిసరి కంటితుడుపు చర్యలు కాదు.. శాశ్వత పరిష్కారం కావాలి: భికు రాంజీ ఇదాతే






**అదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** సంచార, విముక్త జాతులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇక కొనసాగరాదని కేంద్ర సంచార జాతుల బోర్డు మాజీ చైర్మన్ భికు రాంజీ ఇదాతే అన్నారు. వారి సమగ్ర అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం శాశ్వత ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నారా మహేష్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న విగ్రహ ప్రాంగణంలో నిర్వహించిన 75వ విముక్త దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంచార జాతుల విద్యార్థులకు ప్రత్యేక గురుకులాలు, ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అప్పాల ప్రసాద్, స్వర్ణకుమార్, చిరంజీవి, దుర్గేష్, రామ్, యు.మల్లేష్, రాజన్ షిండే, సువీర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ఐదుగురు పోలీస్ అధికారులకు ఘన వీడ్కోలు

**- పదవీ విరమణ సందర్భంగా సన్మానించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**





**ఆదాబ్ సైబరాబాద్, సైబరాబాద్:** పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న ఐదుగురు పోలీస్ అధికారులకు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. సైబరాబాద్ సీపీ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న అధికారులను పోలీస్ శాఖ తరఫున సన్మానించారు.
పదవీ విరమణ పొందిన వారిలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ ఎం. రవీందర్ రెడ్డి, సైబరాబాద్ ఎస్‌బీకి చెందిన ఎస్‌ఐ పి. విజయ్ భాస్కర్ రెడ్డి, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఆర్ఎస్‌ఐ ఫరీద్ ఖాన్, అత్తాపూర్‌కు చెందిన ఏఎస్‌ఐ టి. కేశవులు, బాలానగర్ ట్రాఫిక్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఏబీ శర్మ ఉన్నారు.
ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన అధికారులు పదవీ విరమణ పొందడం వారి జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని అన్నారు. విధి నిర్వహణలో వారు అందించిన సేవలు, సొంతం చేసుకున్న అనుభవం పోలీస్ శాఖకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు తమ విధులను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో సహధర్మచారులు, కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో ఆనందంగా సమయం గడుపుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని సీపీ సూచించారు. ఖాళీగా ఉండకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి తమ వంతు సేవ అందించాలని కోరారు. హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాల అభివృద్ధిలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించిందని, ఆ అభివృద్ధిలో భాగస్వాములైన పోలీస్ అధికారులు గర్వపడాలని అన్నారు. ప్రభుత్వం నుంచి లభించే రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఆర్థిక మొత్తాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సీపీ సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాల విషయంలో పదవీ విరమణ పొందిన అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. పోలీస్ శాఖకు అవసరమైన సందర్భాల్లో తమ అనుభవం, సూచనలతో సహకరించాలని పదవీ విరమణ పొందిన అధికారులను కోరారు.
అనంతరం పదవీ విరమణ పొందిన ఐదుగురు అధికారులను సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించి, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ శ్రీమతి అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ షమీర్‌తో పాటు పలు వురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

TGTEL/26/A4985

# కాలుష్యానికి చెక్.. క్లీన్ ఎనర్జీకి ప్రోత్సాహం!

**- హైదరాబాద్‌లో 'బీఆర్‌ఈ సమ్మిట్ 2026' రోడ్‌షో..**
**- పెట్టుబడులకు దక్షిణాది రాష్ట్రాల ఆహ్వానం**





**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించేందుకు పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రం స్పష్టం చేసింది. పరిశుద్ధ ఇంధనం వైపు భారత్ వేగంగా అడుగులు వేస్తోందని, ఈ మార్పులో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు.న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నవంబర్ 2 నుంచి 5 వరకు జరగనున్న లిభారత పునరుత్పాదక ఇంధన సమ్మిట్ అండ్ ఎక్స్‌పో--2026 (బీఆర్‌ఈ సమ్మిట్)లికు సన్నాహకంగా సోమవారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించారు. జైపూర్, ముంబయి తర్వాత దేశంలో జరిగిన మూడో రోడ్‌షో ఇది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఇంధన రంగ నిపుణులు ఇందులో పాల్గొని తమ రాష్ట్రాల్లో ఉన్న అవకాశాలను వివరించారు.దేశం 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ రోడ్‌షోకు ప్రాధాన్యం ఏర్పడింది. కేవలం సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచడమే కాకుండా.. విద్యుత్ నిల్వ, గ్రీన్ హైడ్రోజన్, తయారీ రంగం, కొత్త సాంకేతికతలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

**- పెట్టుబడులకు ఏపీ సిద్ధం**

ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు మాట్లాడుతూ.. 2029 నాటికి రాష్ట్రంలో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు ఇంధన నిల్వ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, పరిశుద్ధ ఇంధన తయారీ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చెప్పారు.
పరిశుద్ధ ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. నవంబర్‌లో జరిగే బీఆర్‌ఈ సమ్మిట్‌లో ఏపీ తన అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

**- నిల్వ వ్యవస్థలపై తమిళనాడు ఫోకస్**

తమిళనాడు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ డైరెక్టర్ (ఫైనాన్స్) బి. రాజేశ్వరి మాట్లాడుతూ.. పవన, సౌర విద్యుత్ రంగాల్లో తమిళనాడు ఇప్పటికే దేశంలో ముందంజలో ఉందన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెరుగుతున్న కొద్దీ దాన్ని నిల్వ చేసుకునే వ్యవస్థల అవసరం కూడా పెరుగుతోందని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్, ఇతర ఇంధన నిల్వ ప్రాజెక్టులకు రాష్ట్రంలో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారులు సులభంగా అనుమతులు పొందేలా ఆన్‌లైన్ విధానాలను మరింత సరళీకృతం చేస్తున్నామని వివరించారు.

**- తెలంగాణలోనూ భారీ అవకాశాలు**

తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్‌కో) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫరూఖీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశుద్ధ, హరిత ఇంధన రంగానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పరిశుద్ధ, హరిత ఇం ధన విధానం--2025 ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి, పరిశుద్ధ ఇంధన తయారీ వంటి రంగాలకు ప్రోత్సాహకాలు అం దిస్తు న్నట్లు చెప్పారు.రాష్ట్రంలో పరిశ్రమలు, జనాభా పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోందని, భవిష్యత్ అవసరాలను పరిశుద్ధ ఇంధనంతో తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు, తయారీదారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

**- ఇంధన రంగంలో భారత్ కొత్త దశలోకి..**

కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అనుపమ్ కుమార్ మాట్లాడుతూ.. భారత పునరుత్పాదక ఇంధన రంగం ఇప్పుడు కీలక మలుపులో ఉందన్నారు. దేశంలో శిలాజేతర ఇంధన స్థాపిత సామర్థ్యం ఇప్పటికే 300 గిగావాట్లను దాటిందని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల లక్ష్యాన్ని చేరేందుకు మరింత వేగంగా పనిచేయాల్సి ఉందన్నారు.అయితే రాబోయే రోజుల్లో కేవలం విద్యుత్ ఉత్పత్తి పెంచడం సరిపోదని ఆయన స్పష్టం చేశారు. ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను నిల్వ చేసుకోవడం, అవసరమైన ప్రాంతాలకు సరఫరా చేయడం, గ్రీన్ హైడ్రోజన్ తయారీ, ఆధునిక సాంకేతికతల వినియోగం, బలమైన గ్రిడ్ వ్యవస్థ ఏర్పాటు వంటి అంశాలపై సమగ్రంగా దృష్టి పెట్టాల్సి ఉంటుందని చెప్పారు.పునరుత్పాదక ఇంధనం పర్యావరణ పరిరక్షణకు మాత్రమే సంబంధించిన అంశం కాదని.. దేశ ఆర్థికాభివృద్ధి, ఇంధన భద్రత, పరిశ్రమల విస్తరణ, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో నేరుగా ముడిపడి ఉందని అనుపమ్ కుమార్ అన్నారు.సౌర పరికరాల తయారీ, బ్యాటరీలు, ఇంధన నిల్వ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు, బయోఎనర్జీ, డిజిటల్ ఇంధన నిర్వహణ వంటి రంగాల్లో రానున్న రోజుల్లో భారీ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు బీఆర్‌ఈ సమ్మిట్--2026 మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.
కాగా, అంతర్జాతీయ సౌర కూటమి 9వ సమావేశం, గ్రీన్ హైడ్రోజన్‌పై 4వ అంతర్జాతీయ సదస్సుతో పాటు బీఆర్‌ఈ సమ్మిట్--2026ను నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# ఓబీసీ సెల్ నూతన కమిటీలకు దరఖాస్తుల ఆహ్వానం...!

**డిసిసి అధ్యక్షులు లాకవత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్...!!**



**జనగామ, ఆగస్టు 31**

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో... ఓబీసీ సెల్ నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 3వ తేదీన ప్రారంభం కానుంది.జిల్లా, అసెంబ్లీ, డివిజన్, మండల, టౌన్ మరియు గ్రామ స్థాయిలలో చైర్మెన్ మరియు కమిటీ సభ్యుల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తులను సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జనగామ డీసీసీ కార్యాలయంలో సమర్పించాలని డిసిసి అధ్యక్షులు లాకవత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయకులు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేసే అనుభవం, ఆసక్తి, నిబద్ధత మరియు క్రమశిక్షణ కలిగిన నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఓబీసీ సెల్ అబ్జర్వర్లు తిరుపతి, రవీందర్, బాలు యాదవ్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, జనగామ పట్టణ అధ్యక్షుడు ధోర్నాల వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చింతకింది మల్లేష్, కర్రే రాజశేఖర్, జాయ మల్లేష్, ఎదునూరి రవీందర్, మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య అలీమొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బండ్ల ఉమా చారి...!

**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 31**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో... కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ... పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో బండ్ల ఉమా చారి... కీలకంగా కృషి చేశారని కార్యకర్తలు తెలిపారు. ఆయన పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించారు. ఆయన సేవలను గుర్తించిన కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బండ్ల ఉమా చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్న పార్టీ కార్య కర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిదే స్వప్న శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ మసూద్, జిల్లా నాయకులు దాత్రపు నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు హరీష్, గుర్రపు బాలరాజు, జంగిటి నరేష్ , బొట్టు గణపతి పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై బీజేపీ భగ్గుమ్.. 'ఫీజు బకాయి బీజేపీ లడాయి'

**- 40 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలి**
**- బీజేవైఎం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లో నిరసన దీక్ష**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో 'ఫీజు బకాయి--బీజేపీ లడాయి' పేరుతో నిరసన దీక్ష చేపట్టారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ చౌరస్తా వద్ద ఒకరోజు దీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని గిరివర్ధన్ రెడ్డి ఆరోపించారు.



బకాయిల కారణంగా విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
బకాయిలను వెంటనే చెల్లించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా సర్ ఇన్‌చార్జ్ నందనం దివాకర్, పార్లమెంట్ మాజీ కన్వీనర్ ఆర్.కే. శ్రీనివాస్, ఉప్పల్ సర్ కన్వీనర్ గోపాల్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, గిరిజన మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.
ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్, వేణు, మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మి, మాధురి తదితరులు దీక్షలో పాల్గొన్నారు. బీజేవైఎం నాయకులు శ్రీనాథ్, శ్యామ్, పృథ్వి, ఆదిత్య మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారుల సత్తా

**- 13 స్వర్ణం, 12 రజత పతకాలు కైవసం**
**- పతక విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
**- మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష**





**విజయవాడ, ఆగస్టు 31, 2026**

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఎన్‌టీఆర్ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. క్రీడల్లో ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ వేదికలు, శిక్షణ, ప్రోత్సాహకాలు, వనరులను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. 2026, ఆగస్టు 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన అమరావతి స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్‌లో ఎన్‌టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలోని క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని స్వర్ణ, రజత పతకాలు సాధించారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, యోగా విభాగాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని.. రాష్ట్రస్థాయి పోటీల్లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు, కోచ్‌లు భాస్కర్ (బ్యాడ్మింటన్), నవీన్ కుమార్ (ఆర్చరీ), స్వామి (వెయిట్ లిఫ్టింగ్), ఇషాక్, చిరంజీవి (బాక్సింగ్), సంతోష్ (బాస్కెట్‌బాల్), ఆంజనేయులు, శిరీష (యోగా), క్రీడాకారులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రాజాపేట ఆగస్టు 31**



రాజపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 8.9.10. తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మూడవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ మండలంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రైవేటు కాంట్రాక్టు రంగంలో పనిచేస్తున్న యువకులకు కనీస వేతనం భద్రత సామాజిక భద్రత కల్పించాలని కోరారు రాబోయే రోజులలో యువత సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూల పోచయ్య దయ్యాలసిద్ధులు కొయ్య బాబు బొద్దుల మహేష్ తరిగొప్పుల సిద్దు లు నాగారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు



**న్యూఢిల్లీ:** భారత నౌకాదళ అమ్ములపొదిలోకి మరో అత్యాధునిక స్వదేశీ అస్త్రం వచ్చి చేరింది. డీప్‌సీ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్ ఐఎన్‌ఎస్ నిపుణ్ ఇండియన్ నేవీలో జలప్రవేశం చేసింది. విశాఖలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ సంస్థ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని నిర్మించింది. సముద్ర జలాల్లో సరికొత్త సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు చేయగల నిపుణ్ రాకతో ఇండియన్ నేవీ సామర్థ్యం మరింత పటిష్టమైంది.డీప్‌సీ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్-ఖూఎ ఐఎన్‌ఎస్ నిపుణ్ ముంబయి నావల్ డాక్‌యార్డులో అధికారికంగా ఇండియన్ నేవీలో కమిషన్ అయింది. నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ సమక్షంలో ఈ నౌక జల ప్రవేశం చేసింది. భారత నౌకాదళంలో చేరిన ఈ తరహా రెండో డీప్-సీ డైవింగ్ వెస్సెల్ ఇదే కావడం విశేషం. విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ స్వదేశీ ఈ నౌకను నిర్మించింది. 120 మీటర్ల పొడవుతో ఉన్న నిపుణ్ 10,500 టన్నుల బరువు మోసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. సముద్రగర్భంలో 300 మీటర్ల లోతువరకు డైవింగ్ ఆపరేషన్లకు ఇది నిరంతర మద్దతు ఇవ్వగలదు.నిపుణ్ కమిషనింగ్‌లో పాల్గొన్న సందర్భంగా భారత నౌకాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్ర గర్భంలో నిపుణ్ 300 మీటర్ల లోతు వరకు డైవింగ్ ఆపరేషన్లకు నిరంతర మద్దతు ఇవ్వగలదని ఆయన వివరించారు. సముద్రజలాల్లో ఎదురయ్యే ముప్పు స్వభావం నిరంతరం మారుతోందని, సరికొత్త రూపాల్లో క్లిష్టమైన సవాళ్లు వచ్చిపడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సంక్షోభాలను ఎదుర్కోవడంలో స్వదేశీ నౌకల చేరిక ఎంతో కీలకమని నేవీ చీఫ్ పేర్కొన్నారు.ఐఎన్‌ఎస్ నిపుణ్‌లో సముద్రపు అడుగుభాగంలో పనిచేసే డైవర్ల కోసం అత్యాధునిక డైవింగ్ సిస్టమ్స్, నావిగేషన్, ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలతోపాటు వైద్య సహాయ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న జలాంతర్గాములను అత్యంత వేగంగా కాపాడే రాపిడ్ రెస్క్యూ సామర్థ్యం దీని సొంతం. విపత్తు సహాయక చర్యల్లోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుంది. నిపుణ్ రాకతో హిందూ మహాసముద్ర ప్రాంతం-ఖూ=లో భారత నేవీ ఆపరేషనల్ సామర్థ్యం మరింత పటిష్టమైంది.

## 28 ఏండ్ల నాటి కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై విచారణ పునఃప్రారంభం



**కశ్మీర్** లోయలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్నప్పుడు జరిగిన చారిత్రక నేరాలకు సంబంధించిన కేసులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని తిరిగి విచారణ చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై కూడా దృష్టిపెట్టింది స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ . ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించి అనుమానితులను విచారిస్తూ ఆధారాలను సేకరిస్తుంది ఎస్ఐఏ. అంతేకాదు ఇతర ప్రముఖ హత్య కేసులపై కూడా తిరిగి విచారణ చేపడుతుంది ఎస్ఐఏ. ఈ కేసుల విచారణ నిమిత్తం ఎస్ఐఏ బృందం ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సోదాలు చేపట్టింది. 23 మంది పండిట్ల ఊచకోత1998, జనవరి 25న గందర్బల్ జిల్లాలోని వంధామా గ్రామంలో కశ్మీరీ పండిట్ కుటుంబాల ఇళ్లలోకి ఉగ్రవాదులు ఆయుధాలతో చొరబడ్డారు. తొమ్మిది మంది మహిళలు, నలుగు పిల్లలతో సహా మొత్తం 23 మందిని కాల్చి చంపారు. ఈ ఘటన రంజాన్ నెలలోని పవిత్ర రోజుల్లో ఒకటైన షబ్ ఎ ఖద్ర్ రాత్రి, గణతంత్ర దినోత్సవానికి ఒకరోజుముందు జరిగింది. ఈ కేసు సుమారు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉంది. అదేవిధంగా ఉగ్రవాదులు 1989, సెప్టెంబర్‌లో అప్పటి జమ్మూ కశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు అయిన కశ్మీరీ పండిట్ టీకా లాల్ టప్లూను కాల్చిచంపారు. జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేఖూఖీ) ఉగ్రవాది మక్బూల్ భట్‌కు మరణశిక్ష విధించిన జస్టిస్ నీలకంఠ గంజూను 1989, నవంబర్ 4న హత్య చేశారు. వీటితో పాటు1990లో జరిగిన నర్సు సరళా భట్, రచయిత సర్వానంద్ కౌల్ ప్రేమి, అతని కుమారుడు వీరేందర్ కౌల్‌ల హత్య కేసులపై కూడా ఎస్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులకు సంబంధించి బతికి ఉన్న అనుమానితులు, ఉగ్రవాదులకు సహాయం చేసినవారిని గుర్తించడంలో సహాయపడే ఆధారాలను సేకరిస్తుంది.

## మణిపూర్‌లో కాల్పులు.. పారామిలిటరీ జవాన్‌కు గాయం, పలు ఇళ్లకు నిప్పు



**ఇంఫాల్:** మణిపూర్‌లో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దుండగులు పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకోగా కాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఒక జవాన్ కాలుకు గాయమైంది. కాంగ్‌పోక్పి జిల్లాలోని సేనాపతి, పరిసర ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజామున 2.40 గంటల సమయంలో నాగా తెగలకు చెందినవారి ఇళ్లను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. తఫౌ కుకి, పూబా గ్రామాల్లో నాగా నివాసితుల ఇళ్లకు నిప్పు పెట్టారు. లై గ్రామానికి చెందిన నాగా నివాసి ఇంటిని కూల్చివేశారు. 9ఎంఆర్, మారెయిమెయి పరిసరాల్లో కూడా నాగా తెగలకు చెందిన ఇళ్లపై దాడులు జరిగాయి.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బందితో పాటు పారామిలిటరీ దళాలు ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయి. అయితే లియాంగ్‌మై తఫౌ వద్ద ఊహించని విధంగా కాల్పులు జరిగాయి. 36 సీఆర్‌పీఎఫ్‌కు చెందిన జవాన్ కాలికి బుల్లెట్ గాయమైంది. సేనాపతిలోని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇరువైపుల నుంచి కాల్పులు జరిగినట్లు కనిపించిందని, అయితే బుల్లెట్ ఏ దిశ నుంచి వచ్చిందో తాను గుర్తించలేకపోయానని గాయపడిన ఆ జవాన్ తెలిపారు.మరోవైపు తమ ఇళ్లను లక్ష్యంగా చేసుకోవడంపై నాగా తెగల ప్రజలు ఆగ్రహం చెందారు. ఇంఫాల్ -- దిమాపూర్ హైవేను దిగ్బంధించారు. దీంతో మణిపూర్, నాగాలాండ్ మధ్య ఉన్న నేషనల్ హైవే 2 మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది.

# నేపాల్‌లో 903కు చేరిన మృతుల సంఖ్య



**నేపాల్:** నేపాల్‌లో ప్రకృతి సృష్టించిన పెను విషాదం అంతకంతకూ తీవ్రరూపం దాలుస్తోంది. నేపాల్- టిబెట్ సరిహద్దుల్లో హిమానీనదం, మంచు, రాళ్లు విరిగిపడటంతో సంభవించిన ఆకస్మిక వరదలు భారీ విధ్వంసాన్ని మిగిల్చాయి. ఆగస్టు 26వ తేదీన సంభవించిన విపత్తులో ఉత్తర, మధ్య నేపాల్‌లోని పలు పట్టణాలు, గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గడిచిన ఆరు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నా, మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. తాజా అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 903 మంది చనిపోయారు. మరో 4,247 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది.ఎనిమిది జిల్లాల్లో మృతదేహాల వెలికితీతవరదలు, కొండచరియల విరిగిపడటంతో తీవ్రంగా ప్రభావితమైన ఎనిమిది జిల్లాల్లోనూ మృతదేహాలను వెలికితీశారు. చిత్వన్?లో అత్యధికంగా 272 మృతదేహాలు లభించాయి. నావల్?పరాసి ఈస్ట్?లో 207, నావల్?పరాసి వెస్ట్?లో 151, గోర్ఖాలో 62 మృతదేహాలను గుర్తించారు. నువాకోట్?లో 95, ధాదింగ్?లో 55, తనహున్?లో 37, రసువాలో 24 మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశాయి. గల్లంతైన వారిలో భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మొత్తం 4,247 మంది ఆచూకీ తెలియకపోగా వారిలో 85 మంది భద్రతా సిబ్బంది, 320 మంది విదేశీయులు ఉన్నట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. ఇంకా పలువురు శిథిలాలు, వరద బురదలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. దీంతో సహాయక బృందాలు పగలు, రాత్రి తేడా లేకుండా గాలింపు చర్యలు చేపడుతున్నాయి.గల్లంతైన వారిలో 14 మంది ఏపీ వాసులునేపాల్ వరదల్లో పలువురు భారతీయులు గల్లంతయ్యారు. అందులో ఏపీకి చెందిన 14 మంది యాత్రికుల ఆచూకీ కోసం అధికారులు ప్రయత్నిస్తున్నారు. వీరిలో ఏడుగురు ఏపీకి చెందినవారు కాగా, మరో ఏడుగురు ఎన్నారైలు ఉన్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఇన్ఫోసిస్ ఉద్యోగి గోపిశెట్టి లక్ష్మీనాథ్ ఆచూకీ ఇంకా లభించలేదు. గల్లంతైన భారతీయుల ఆచూకీ, వారి తరలింపు కోసం నేపాల్ అధికారులతో ఏపీ ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఇదిలా ఉండగా, టిబెట్‌లోని సాగా కౌంటీ నుంచి 144 మంది యాత్రికులు సురక్షితంగా నేపాల్ వైపు చేరుకున్నారు. ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కోడారి చెక్‌పోస్టు మీదుగా వీరంతా కాఠ్‌మాండు చేరుకున్నారు. వీరిలో 20 మంది తెలుగువారు ఉన్నారు. సురక్షితంగా బయటపడిన యాత్రికులు మంగళవారం ముంబయి చేరుకుని అక్కడి నుంచి తమ స్వస్థలాలకు వెళ్లనున్నారు.20 వేల మందితో సహాయక చర్యలువిపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలను నేపాల్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. దాదాపు 20 వేల మంది భద్రతా సిబ్బంది, 14 సైనిక హెలికాప్టర్లను రంగంలోకి దించారు. ఆరు ప్రత్యేక వైద్య బృందాలు క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాయి. వరదల్లో గాయపడిన వారికి చికిత్స అందించడంతో పాటు శిథిలాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే భారీ వర్షాలు, కొండచరియలు, దెబ్బతిన్న రహదారులు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. వరదల ధాటికి 25 మైళ్లకు పైగా రహదారులు, 40 సస్పెన్షన్ వంతెనలు ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. దీంతో మారుమూల ప్రాంతాలకు సహాయక సామగ్రిని తరలించడం కూడా సవాల్‌గా మారింది.త్రిశూలీ టన్నెల్ వద్ద ఉత్కంఠతిశూలీ-3ఏ జలవిద్యుత్ కేంద్రం టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సుమారు 100 మంది కార్మికులు అక్కడ చిక్కుకుపోయినట్లు సమాచారం.

# యోధ్య విరాళాల చోరీపై రిపోర్టింగ్ చేసిన జర్నలిస్టు అభిషేక్‌పై ఎస్సీ-ఎస్టీ కేసు..



**న్యూఢిల్లీ:** అయోధ్య రామాలయంలోని విరాళాలు చోరీ అయినట్లు జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ సంచలనాత్మక రిపోర్టింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ జర్నలిస్టుపై ఇప్పుడు రోడ్ రేజ్ కేసు నమోదు అయ్యింది. దీంతో అభిషేక్ సుప్రీంకోర్టు)ను ఆశ్రయించారు. అభిషేక్‌పై నమోదు అయిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తరపున కౌన్సిల్ సుప్రీం కోర్టును కోరారు. అయితే ఆ కేసును మంగళవారం విచారించనున్నట్లు అత్యున్నత న్యాయ స్థానం పేర్కొన్నది. అయోధ్య రామ మందిరం విరాళాల చోరీ కేసును బహిర్గతం చేయడం వల్లే తనపై ఘజియాబాద్ పోలీసులు రోడ్ రేజ్ కేసు పెట్టినట్లు అభిషేక్ తన పిటీషన్‌లో ఆరోపించారు. ఎస్-ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తనపై కేసు కూడా బుక్ చేశారన్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసును రేపు విచారించనున్నది.జర్నలిస్టు అభిషేక్‌పై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, కఠినమైన ఎస్సీ-ఎస్టీ చట్టం కింద కూడా ఓ కేసు దాఖలైందని, 20వ తేదీన పోలీసులు తన ఇంటిని రెయిడ్ చేశారని, నిన్న కూడా 5 గంటలకు పోలీసులు వచ్చారని, రిట్ పిటీషన్ దాఖలు చేస్తున్నానని, ఇవాళ లేదా రేపైనా విచారణ చేపట్టాలని జర్నలిస్టు తరపున న్యాయవాది సుప్రీంను కోరారు. అయితే ఆ పరిశీలిన పరిగణలోకి తీసుకున్న సీజేఐ.. ఈ కేసును విచారించనున్నట్లు చెప్పారు. రామమందిరంలో జరిగిన అవినీతితో పాటు జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ అనేక ఇన్వెస్టిగేటివ్ అంశాల్లో రిపోర్టింగ్ చేశాడు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సన్నిహితంగా ఉండే ఓ ఐఏఎస్ గురించి కూడా అతను సంచలనాత్మక కథనాన్ని అందించాడు. బదోయి వద్ద 2023లో 20 కోట్ల వ్యవసాయ భూమి కొన్ని కేసులో జర్నలిస్టు అభిషేక్ ఓ వివాదాస్పద రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది. జర్నలిస్టు అభిషేక్ తన వాహనంతో వెనుక నుంచి ఢీకొట్టినట్లు ఆగస్టు 18వ తేదీన ఓ టూవీలర్ రైడర్ ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత తనను బెదిరించి, దూషించాడు అని కూడా ఆ ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు. భారతీయ న్యాయ సంహితతో పాటు ఎస్సీ-ఎస్టీ చట్టం కింద అభిషేక్‌పై కేసు బుక్ చేశారు. అయితే ఆ ఆరోపణలు అన్నీ నిరాధారమైనవని ఉపాధ్యాయ తెలిపారు. తన కుమార్తెను స్కూల్ నుంచి తీసుకువస్తున్న సమయంలో.. ఓ వ్యక్తి తన కారుకు అడ్డం వచ్చి గొడవ సృష్టించినట్లు జర్నలిస్టు తెలిపాడు. తనతో పాటు కూతురు ఉండడం వల్ల ఎటువంటి గొడవ పడలేదన్నారు. అయితే తనమీద కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం రోడ్ రేజ్ కేసు బుక్ చేసిందని ఉపాధ్యాయ ఆరోపించాడు. ఘటన చోటుచేసుకున్న ప్రదేశానికి వెళ్లి షాపుల్లో ఉన్న సీసీటీవీలను పరిశీలించాలని తోటి జర్నలిస్టులను కోరినట్లు ఉపాధ్యాయ తెలిపాడు. కానీ పోలీసుల దాని కన్నా ముందే ఆ వీడియోలను డిలీట్ చేయించినట్లు ఉపాధ్యాయ ఆరోపించారు.

## టీవీకే-కాంగ్రెస్ మధ్య విబేధాలు.. ప్రధానిగా రాహుల్‌కు విజయ్ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పట్టు



తమిళనాడులో విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ ప్రధాన భాగస్వామిగా ఉంది. అయితే, ఇప్పుడు ఈ కూటమిలో విబేధాలు చోటు చేసుకున్నాయి. ప్రధాని అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, టీవీకే పార్టీల మధ్య వివాదం నడుస్తోంది. 2029లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీకి విజయ్ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.లేదంటే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి ఎస్.రాజేశ్ కుమార్ హెచ్చరించారు. తనతోపాటు పి.విశ్వనాథన్ కూడా మంత్రి పదవికి రాజీనామా చేస్తారని ఆయన అన్నారు. దీనికి కారణం ఉంది. 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయ్ ప్రధాని అభ్యర్థిగా ఉంటారంటూ టీవీకే నేతలు తమిళనాడులో ప్రచారం చేస్తున్నారు. విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ఆ పార్టీ నేతలు బలపరుస్తున్నారు. పైగా ఇటీవల ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన సర్వేలో విజయ్‌న ప్రధాని అభ్యర్థిగా 9 శాతం మంది అంగీకరిస్తున్నట్లు వెల్లడైంది.దీంతో విజయ్‌కు మద్దతు పెరిగింది. ఇదే కాంగ్రెస్ పార్టీకి ఆగ్రహం తెప్పిస్తోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీకి ఉన్న ఇమేజ్ దృష్ట్యా 2029 ఎన్నికల్లో ఆయనే ప్రధాని అభ్యర్థి అని కాంగ్రెస్ ఎప్పటినుంచో ప్రచారం చేస్తోంది. దేశానికి కాబోయే ప్రధాని రాహులే అంటూ ఎప్పటినుంచో చెబుతోంది. అలాంటిది, తమిళనాడులో టీవీకే విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా చూపెడుతుండటంపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్క చుక్క చమురునూ రానివ్వం.. అమెరికాకు ఇరాన్ వార్నింగ్




**అమెరికా** :తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు .అమెరికా ఆర్థిక యుద్ధం కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు .మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు. ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది.

## హల్ద్వానీ 'శుద్ధీకరణ' వివాదం- రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు




**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. వాల్మీకి కమ్యూనిటీకి చెందిన సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న కార్యక్రమ వేదికను శుద్ధి చేసిన విషయంలో రాజకీయ వివాదం చెలరేగింది. ఇదే అంశంపై ఆగస్టు 29న దిల్లీల్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తమ సామాజిక వర్గం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఆగస్టు 11న హల్ద్వానీలోని రాంలీలా మైదానం లో జరిగిన "ఆచారం, పరిశుభ్రత కార్యక్రమం "లో నేను స్వయంగా పాల్గొన్నాను. ఆ కార్యక్ర మంలో షెడ్యూల్డ్ కులాలతో పాటు సమాజ ంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కులానికి, ఈ ఆచారానికి ఎటువంటి సంబంధం లేదు. కానీ, విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వాల్మీకి సామాజిక వర్గ భావాల ను తీవ్రంగా గాయపరిచాయి. కార్యక్రమంలో పాల్గొన్న వారిని అస్పృశ్యత పాటించేవారిగా దళిత వ్యతిరేకులుగా రాహుల్ చిత్రీకరించారు."-వాల్మీకి కమ్యునిటీ సభ్యుడు, ఫిర్యాదుదారుఅసలేం జరిగింది?ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం, ఆగస్టు 11న కొందరు వ్యక్తులు అక్కడి సభావేదికను శుద్ధిచేశారన్న ఆరోపణలతో రాజకీయ వివాదం చెలరేగింది. ఈ విషయంపై ఆగస్టు 29న దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖర్గే బహిరంగసభ వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.మరోవైపు, రాహుల్ గాంధీపై ఎఫ్?ఐఆర్? నమోదు చేయడంపై కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. కులతత్వ భావజాలంపై పూర్తి శక్తితో పోరాటం సాగిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసును చట్టబద్ధంగా ఎదుర్కొంటామని పేర్కొంది. ఈ విషయంలో బీజేపీ తీరుపై ఉత్తరాఖండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కుమారి సెల్జా ఎక్స్? పోస్టులో తీవ్రంగా విరుచుకుపడ్డారు."ఖర్గే సభ అనంతరం వేదికను శుద్ధీకరణ చేసిన వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదు, కానీ ఆ కులతత్వ చర్యకు వ్యతిరేకంగా గళం విప్పిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యాదృచ్ఛికం కాదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల 'దళిత, రాజ్యాంగ వ్యతిరేక' మనస్తత్వానికి ఉదాహరణ. ఈ మొత్తం విషయంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు?" కుమారి సెల్జా వ్యాఖ్యానించారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# వెలిగొండతో వెలుగులు.. ఇది నినాదం కాదు, మా విధానం

**మార్కాపురం జిల్లా :**వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభంపై మార్కాపురం ప్రజలకు మంత్రి లోకేశ్ అభినందనలు 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు నిజం చేశారని ప్రశంస కరవు, ఫ్లోరైడ్ సమస్యలకు ఈ ప్రాజె క్ట్‌తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా ప్రాజెక్ట్ కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రజల అభిమానం పొ ందడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో మార్కాపురం జిల్లా ప్రజలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత దశ, దిశ మారబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు."వలసల కష్టాలకు సెలవు చెబుతూ, అభివృద్ధికి స్వాగతం పలుకు తున్న మార్కాపురం జిల్లా ప్రజలకు వెలిగొండ






ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు" అని తన సందేశాన్ని ప్రారంభించారు. దాదాపు 30 ఏళు ్లగా ప్రజలు ఎదురుచూస్తున్న కలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నిజం చేస్తున్నారని కొనియా డారు. తీవ్ర కరవుతో అల్లాడుతున్న ఈ ప్రాం తాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు దశాబ్దాలుగా ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం నుంచి విముక్తి కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని వివరించారు. "వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కేవలం సాగునీరే కాకుండా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాం. తాగు, సాగు నీటి లభ్యతతో ఈ ప్రాంతంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం" అని లోకేశ్ తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించి, తమ భూములను, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలియజేశారు.ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రజా ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి చేయడం ద్వారా వారి అభిమానాన్ని పొందడమే మేం కోరుకునే అసలైన క్రెడిట్. 'వెలిగొండ జలసిరులు-అభివ ృద్ధికి రెక్కలు' అనేది కేవలం నినాదం కాదు, అది కూటమి ప్రభుత్వ విధానం" అంటూ ఆయ ంన తన పోస్టులో పేర్కొన్నారు. వెలిగొండ జలా లతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## విశాఖలో ఘోర ప్రమాదం.. కారులో సజీవదహనమైన డ్రైవర్



**విశాఖపట్నం జిల్లా:** అత్యంత విషాదకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆనందపురం-పెందుర్తి సర్వీస్ రోడ్డులో ఓ కారు లారీని ఢీకొట్టిన అనంతరం మంటలు చెలరేగడంతో, వాహనంలో ఉన్న డ్రైవర్ సజీవ దహనమయ్యారు. ఈ హృదయ విదారక ఘటన గాంధ్రిగుండం పరిధిలోని సత్తారువు జంక్షన్ వద్ద జరిగింది.వివరాల్లోకి వెళ్తే, జాతీయ రహదారి-16 సర్వీస్ రోడ్డుపై అతివేగంగా వెళ్తున్న ఓ కారు, తన ముందున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి కారు ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే కారు మొత్తానికి అగ్నికీలలు వ్యాపించడంతో డ్రైవర్ బయటకు రాలేకపోయారు. వాహనం లోపలే చిక్కుకుపో యిన ఆయన, మంటల్లో కాలి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమా పక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, వారు వచ్చేసరికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆనందపురం ఎస్ఐ శివ ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రమాద సమయంలో కారు నంబర్ ప్లేట్ ఊడిపోయి లారీకి అతుక్కుపోవడాన్ని పోలీసులు గుర్తించారు. ఆ నంబర్ ఆధారంగా మృతుని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విశాఖలో స్పా సెంటర్లపై మెరుపు దాడులు.. పోలీసుల అదుపులో యువతీ యువకులు




**విశాఖపట్నం,ఆగస్టు31:** నగరంలోని వివిధ ప్రాంతాల్లోని స్పా సెంటర్లపై పోలీసులు మెరుపు దాడుల చేశారు. విశాఖలోని మొత్తం121 సెంటర్లపై ఆదివారం రాత్రి ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఆధారాలను పోలీసులు గుర్తించారు. ఆ క్రమంలో నలుగురు మహిళలు, ముగ్గురు విటులతోపాటు నిర్వాహకులను గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే నలుగురు మహిళలను పోలీసులు రక్షించారు. ఆ తర్వాత వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గాజువాక, చిన గంట్యాడ, మీయామీ ఆయుర్వేదిక్, థాయ్ స్పాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో పోలీసులు ఈ దాడులు చేశారు.స్పా ముసుగులో పెద్ద ఎత్తున వ్యభిచారం జరుగుతున్నట్లు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో నగర సీపీ ఆదేశాల మేరకు పోలీసులు మెరుపు దాడులు చేశారు.

# కరువు నేలకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు

**మార్కాపురం జిల్లా** మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు మూడు జిల్లాల్లో లక్షలాది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు అంటూ వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు భావోద్వేగంతో స్పందించారు. కరవుతో అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందన్నా రు. వెలిగొండ జలాలు ప్రజల జీవితాల్లోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని చంద్రబాబు వెల్లడించారు.చంద్రబాబు నాయక త్వంలోనే సాధ్యం: సొరంగం నుంచి తొలిసారి కృష్ణా జలాలు వెలువడిన దృశ్యం ఎంతో ఉద్వే గానికి గురిచేసిందని మంత్రి లోకేశ్ అన్నారు. 'వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు' అంటూ ఓ వీడియోను లోకేశ్ పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చరిత్ర సృష్టించాలన్నా ఆ చరిత్రను తిరగరాయాలన్నా చంద్రబాబుకే సాధ్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వెనుకబడిన మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు హార్టికల్చర్ హబ్‌లో చేర్చడం, వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందన్నా



రు. వెలిగొండ ప్రాజెక్టు పేరు ఎత్తే అర్హత వైఎస్సార్సీపీ నేతలకు లేదని మండిపడ్డారు. చరిత్రలో చిరస్థాయిగా : కరువు నేలకు కృష్ణమ్మ వరప్రదాయినిగా వెలిగొండ ప్రాజెక్టు నిలుస్తు ందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రకాశం, మార్కాపురం జిల్లా ప్రజల గుండెల్లో చంద్రబాబు చెరగని ముద్ర వేశారని వెలిగొండ ప్రారంభోత్సవం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు.అపర భగీరథుడు : కరువు నేలకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు నాయుడు అని మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, మాజీమంత్రి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి అభివర్ణించారు. ఎన్టీఆర్ ఆశయం, చంద్రబాబు సంకల్పం, మూడు జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్ట్‌తో సాకారమవుతోందని తెలిపారు. వెలిగొండతో పాటు పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో మేలు చేస్తుందని, గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబుకు హోంమంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రకాశం జిల్లాలో వలసల కష్టాలు తీరడంతో కరువు నేలపై సిరుల పంటలు పండనున్నాయని భరోసా ఇచ్చారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం కేవలం 48 రోజుల్లోనే రూ.768 కోట్ల ఆర్అండ్ఆర్ పరిహారం అందించిందని తెలిపారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో వెలిగొండకు సుమారు రూ.840 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, రూ.150 కోట్ల అప్పు మిగిల్చి వెళ్లిందని సోమిరెడ్డి విమర్శించారు. మూడు దశాబ్దాల తర్వాత : 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల నెరవేరిందని మంత్రి సంధ్యారాణి ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. 1996 మార్చి 5న చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును మూడు దశాబ్దాల తర్వాత అదే చంద్రబాబు చేతుల మీదుగా పూర్తి చేసి ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. ఆనాడు కొబ్బరికాయ కొట్టిన చంద్రబాబే ఈనాడు గుమ్మడికాయ కట్టి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారని సంధ్యారాణి వెల్లడించారు. కరువు నేల ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలకు వెలిగొండ వరమని లక్షలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి ఫ్లోరైడ్ లేని స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని తెలిపారు. నల్లమల కొండల్లో 18.8 కిలోమీటర్ల మేర తవ్విన రెండు సొరంగాలు దేశంలోనే అతి పెద్దవని శ్రీశైలం నుంచి వరద జలాలను నల్లమల సాగర్‌కు తీసుకొచ్చే అద్భుతమైన ప్రాజెక్టు ఇదని వివరించారు.

# విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన

**విశాఖపట్నం:** పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మెగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశాఖ ఆనందపురం మండలం ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎం టరాలజిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.రూ.2,000 కోట్ల పెట్టుబడి, 9,000 ఉద్యోగాలు విశాఖలో నెలకొల్పనున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఏఐజీ యాజమాన్యం ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. నిర్మాణం పూర్తయితే వెయ్యి పడకల సామర్థ్యంతో ఇది ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు



9,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడగలదని అంచనా వేస్తున్నారు.రెండు దశల్లో నిర్మాణం.. ప్రపంచ స్థాయి సేవలు హాస్పిటల్ నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి సేవలు ప్రారంభించాలని భావిస్తున్నారు. మిగిలిన 350 పడకలతో రెండో దశను ఆ తర్వాత రెండేళ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశ ాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 50కి పైగా వైద్య విభాగాలతో ప్రపంచ స్థాయి సేవలు అందించనున్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా ఒకేచోట శిక్షణ, పరిశోధన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో ఒక సంపూర్ణ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు.ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలు, భవిష్యత్ సేవలకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ)ను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు, ఏఐజీ వైస్ ఛైర్మన్ పీవీఎస్ రాజు, డైరెక్టర్ జీవీ రావు, సీఈవో సామ్ రిజ్వీ, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ సహా పలువురు ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

## పరిశ్రమలకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు.. 33శాతం పచ్చదనం తప్పనిసరి



**అమరావతి, ఆగస్టు 31:** ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు.పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం వల్ల వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యతన్నారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితమంటూ డ్రామాలు

**మార్కాపురం, ఆగస్టు 31:** వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్వాకాలను మంత్రి నిమ్మల రామానాయుడు కడిగిపారేశారు. వెలిగొండ పేరుతో జగన్ చేసిన మోసాన్ని సభలో ఆసాంతం వివరించారు. 2019-2024 మధ్య కాలంలో వెలిగొండ పేరుతో చేసిన దుర్మార్గాలను ఎండగట్టారు. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ మిషన్ తీయడానికి కనీస ప్రయత్నం చేయకుండానే.. రూ.2 వేల కోట్లకు పైగా పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితమంటూ ఆనాడు జగన్ డ్రామాలాడారంటూ విరుచుకుపడ్డారు.చంద్రబాబు హయాంలో ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న చర్యలు.. నిర్వాసితుల విషయంలో చంద్రబాబు పెద్ద మనస్సుతో వ్యవహరించారంటూ గత రెండేళ్ల కాలంలో జరిగిన పరిణామాలను మంత్రి వివరించారు. నాడు జగన్ ఇంకా పూర్తిగా తవ్వని సొరంగంలో కార్పెట్ వేసుకుని నడిచి నకిలీ జాతికి అంకితం కార్యక్రమాన్ని చేపట్టారని మండిపడ్డారు.



## లిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తానంటూ నమ్మించి మోసం

**మార్కాపురం, ఆగస్టు 31:** వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశానంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి మోసం చేశారంటూ ఎంపీ మాగుంట శ్రీనివా సులు ఆగ్రహం వ్యక్తంచేశారు. వెలిగొండ ప్రాజె క్ట్ ప్రారంభోత్సవ వేదికపై గొడ్డలి పార్టీ అధ్య క్షుడు జగన్‌పై ఎంపీ విరుచుకుపడ్డారు. జగన్ ఓ మూర్ఖుడంటూ వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత ్సవం జరిగిన తీరు చూస్తుంటే భావోద్వేగంతో కళ్ల వెంబడి నీళ్లు తిరుగుతున్నాయన్నారు. మార్కాపురం ప్రజలు, రైతులకు మేలు చేసేలా వెలిగొండ ప్రాజెక్ట్‌ను సీఎం చంద్రబాబు పూర్తి చేశారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం సాయం అందించిందని



చెప్పారు. కులపోడని 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకున్నామని.. వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశానంటూ ఇక్కడి ప్రజలను మోసం చేశారంటూ విరుచుకుప డ్డారు. మార్కాపురం జిల్లా ప్రజలకు ఇంత మేలు చేసిన చంద్రబాబుకు అండగా నిలుద్దామని ఎంపీ మాగుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పంచె కట్టుతో సాంప్రదాయంగా పూజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జలహారతి ఇచ్చిన అనంతరం కెనాల్ ఒడ్డున కృష్ణమ్మకు సీఎం సాష్టాంగ ప్రణామం చేయడంతో.. రైతులు, మహిళలు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అనంతరం వెలిగొండ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించి.. జాతికి అంకితం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ వద్ద గేట్లు ఎత్తి నల్లమలసాగర్‌కు నీటిని విడుదల చేశారు. స్థానిక రైతులతో బటన్ నొక్కించి గేట్లు ఎత్తించారు సీఎం. ఆ వెంటనే కెనాల్ నుంచి పరవళ్లు తొక్కుతూ నల్లమలసాగర్ వైపు కృష్ణా జలాలు మళ్లాయి.నీటి విడుదలతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడపలో కరవు ప్రాంతాలకు జలకళ సంతరించుకుంది. 1996 మార్చి 5 న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు.. 30 ఏళ్ల తరువాత దానిని పూర్తి చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, మంత్రులు ల దుర్గేష్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.